# <u>పత్రికా ప్రకటన</u>

తేది.04.05.2018.

## <u>క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న 12 మంది నిందుతుల అరెస్ట్</u>

***వారి వద్ద నుండి రూ.1,00,500 నగదు, 15-సెల్‌ఫోన్‌లు, 6-మోటారు సైకిళ్ళు స్వాధీనం***

క్రికెట్ బెట్టింగ్ వలన ఎందరో తమ విలువైన డబ్బు, జీవితాలని నాశనం చేస్కుంటున్నారు. ఈ నేపధ్యంలో విజయవాడ పోలీస్ శాఖకు అందిన సమాచారం మేరకు, క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న వారిని పట్టుకొవడానికి పకడ్బందీ చర్యలు తీసుకోవడం జరిగింది. ఈ చర్యలలో భాగంగా పటమట పోలీస్ వారికి వచ్చిన సమాచారం మేరకు క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న బుకీనీ మరియు సబ్‌బుకీలను అరెస్ట్ చేయడం జరిగింది

**<u>అరెస్ట్ చేసిన నిందితుల వివరాలు :</u>**

1) కెల్లీ చంద్ర మోహన్ అలియాస్ మోహన్ (32)
2) మద్దాల వెంకట ఫనికుమార్ (33)
3) చందా కిరణ్ తేజ (29)
4) నర్రా వివేకానంద (26)
5) పాపోలు లక్ష్మీ నారాయణ (44)
6) కోమ్మూరి నాగార్జున (38)
7) యారం రాకేష్ (28)
8) షేక్ ఖాన్ బాషా (22)
9) మునగా షేషు బాబు (33)
10) పాలేటి దుర్గా ప్రసాద్ (28)
11) నంభూరి రవి కుమాంా్(30)
12) వెలగపూడి శ్రీనివాస రావు (53)

విచారణలో... క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న వారి గురించి వచ్చిన సమాచారం మేరకు పటమట పోలీస్ స్టేషన్ పరిధిలో ది.03.05.2018వ తేది రాత్రి 08.30 గంటలకు కరెన్సీనగర్ మెయిన్ రోడ్డులో వున్న కమలా రెసిడెన్సీ, 2వ అంతస్తులో ఫ్లాట్ నెంబర్-206 నందు విజయవాడ మారుతీ కో-ఆపరేటివ్ కాలనీకి చెందిన కెల్లీ చంద్ర మోహన్ అలియాస్ మోహన్ (32) అను వ్యక్తి కరెన్సీ నగర్‌లో ఫ్లాట్‌ను అద్దెకు తీసుకుని ఆ ఫ్లాట్‌లో చట్ట వ్యతిరేకముగా బయట నుండి ఆటగాళ్ళను పిలిపించి వారి వద్ద నుండి డబ్బులు పనంగా పెట్టి కమీషన్ తీసుకుని ఐ.పి.ఎల్ క్రికెట్ బెట్టింగ్ జూదాన్ని నిర్వహిస్తుంనట్లు అందిన సమాచారము మేరకు దాడి చేసి క్రికెట్ బెట్టింగ్స్ నిర్వహిస్తున్న బుకీనీ మరియు అతనితో పాటు 11 మంది సబ్‌బుకీలను అరెస్టు చేసి వారి వద్ద నుండి క్రికెట్ బెట్టింగ్‌కు ఉపయోగిస్తున్న రూ. 1,00,500 నగదును, సెల్‌ఫోన్‌లు-15 మరియు మోటార్ సైకిళ్ళు-6 స్వాధీనం చేసుకోవడం జరిగింది.

ఈ సందర్భంగా తెలియజేయునది ఏమనగా రాజధాని అమరావతి ప్రాంతముతో ప్రశాంతతకు భంగం కలిగేవిధంగా ఎటు వంటి అసాంఘిక కార్య క్రమాలకు అవకాశం ఇవ్వ కుండా విజయవాడను నేరరహిత నగరంగా తీర్చి దిద్దేందుకు నగర పోలీస్ కమీషనర్ శ్రీ గౌతం సవాంగ్ ఐపిఎస్ వారి సారధ్యంలో పోలీస్ శాఖ పలు చర్యలు తీసుకోవడం జరుగుతున్నాది. క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న వారిపైనా, పాల్గొంటున్న వారిపైనా ఇదే విధమైన దాడులు కొనసాగుతాయి. క్రికెట్ బెట్టింగ్ మాత్రమే కాదు ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడినప్పటికి పోలీసులు వారిపై కఠిన చర్యలు తీసి కొంటారు.

--xx--